# లతాబంధము

ఎం. ఎస్. ప్రకాశరావు

సుందరరావు తండ్రి అగ్నిహోత్రంలాంటి మనిషి. రవంత ఆచారము, అంతకన్న ఎక్కువ ఛాందసమూ, యీ రెంటినిమించిన ముక్కోపమూ ఆయన స్వభావంలో కొట్టొచ్చినట్లు కనబడతాయి. ఆయనకి సంప్రదాయాలు, పూర్వాచారాల మీద దృఢమయిన విశ్వాసం వుంది. అది సాధారణంగా అచంచలమయినది. ఒకవేళ ఖర్మంజాలక ఆయన వేటిపయినయినా తన అభిప్రాయం మార్చుకున్నాడో, అది ఆయన ఛాందసంలాగే ప్రమాదహేతువే నన్న విషయం గ్రహించడానికి సుందరరావు కాటే కాలం పట్టలేదు. ఎందుకంటే 'ఆడదానికి, నా మొహం చదువెందుకయ్యా' అని ఆయన చాలాకాలం బల్లగుద్ది వాదించడమే కాకుండా, అలా చదివించిన తండ్రులను దారుణంగా ఎద్దేవా చేయడం అతనికి తెలుసు.

అటువంటి వ్యక్తి ఒకసారి వో స్నేహితుని ఇంటికి వెళ్ళడం జరిగింది. ఆ యింటి కోడలు పల్లెటూరి మనిషి; తలుపుతీసి పరాయి మగవాడిని చూచి, ఖంగారు పడిపోయి, భడీల్న ఆయనముఖంమీద నే తలుపు వేసేసి "స్నానం చేస్తున్నారు. ఆలా అరుగుమీద కూర్చోండి" అని లోపలినుంచే చెప్పిపోయింది.

ఆనాటినుంచీ చదువురాని ఆడదంటే ఆయనకి ఆగ్రహం వచ్చి, "మాకోడలు చదువుకున్నదే కావాలి" అని పట్టుబట్టి, నలుగురితోనూ చకచకా "కీస్ పీస్" అని ఇంగ్లీషులో కూడా మాట్లాడే లతని చూసి ముచ్చటపడిపోయి, "ఏమంటావురా అబ్బీ?" అని సుందరాన్ని అడిగేశారు. ఏ కళ నున్నాడో ఏమో 'ఊఁ' అనేశాడతను. ఆతరువాతే తాను చేసిన పొరబాటు తెలుసుకుని చాలా గాభరా పడిపోయి వేళ్లు కొరికేసుకున్నాడు. అతనికి లత అంటే కోపమేమీ లేదు. అసలు యీ పెళ్లనే గొడవంటేనే భయం. పెళ్లంటే సంసారం. సంసారమంటే ఆదివారం ప్రొద్దున్నే సుబ్బయ్య కొట్లో కందిపప్పు బేరం చెయ్యడమన్నమాట, ఏవో పుస్తకాలు చదువుకుంటూ మీనమేషాలు లెక్కబెట్టే తనలాంటి పడకకుర్చీ రాయుడికి బెడదంతా ఏమిటి? ఒకసారి కొప్పుకున్నాక కాదంటే తండ్రి తంతాడేమో నని భయం. అంటే ఆయన నిజంగా నడిమీద దుడ్డు బజాయిస్తాడని కాదు. నిజానికాయన వాక్ప్రహారాలకంటే దుడ్డుప్రహారమే చాలానయం. అంచేతనే ఏంచేయాలో తెలియక గిలగిలలాడేడు సుందరం. ఏం చేయడానికి తోచక అలా లైబ్రరీ కేసి వెళ్ళాడు ఒకనాడు.

అక్కడ అతనికి నచ్చిన పుస్తకమొక్కటీలేదు. ఏమూల చూసినా శరత్ పుస్తకాలే. చివరికి శరత్ కథల పుస్తకమొకటి తీశాడు. రెండు పుటలు చదివాడోలేదో "అరే, మీకూ శరత్ పుస్తకాలంటే ఇష్టంలాగుందే?" అంటూ వచ్చింది లత. పెళ్ళికాని పిల్ల తాను పెళ్ళి చేసుకోబోయే కుర్రవానితో ఆవిధంగా మాట్లాడేసేయడం ఆచారాలకీ, సంప్రదాయాలకి విరుద్ధంగా అనిపించింది సుందరానికి. అయితే ఆ మాట పైకనలేదతను.

"ఆఁ ఏమన్నారూ? అవును అవును శరత్! ఇదిగో ఇది శరత్ పుస్తకమే. నేను కొద్దిగా చదివాను" ఛస్! తనంత నీళ్లెందుకు కారిపోయాడో అతని కర్థం కాలేదు.

"ఏమేమిటి? శ్రీకాంత్?"

"ఉహూఁ"

"పోనీ శేష ప్రశ్న?"

"అబ్బే లేదు"

"దేవదాసు? విప్రదాసు?" వో అరడజను పేర్లు చెప్పిందామె. అవి అతను వినలేదు కూడాను.

"అబ్బెబ్బే, ఆవేవీ చదవలేదు"

"మరిమీరు చదివిందేమిటి?" ఆఖరున 'నామొహం' అనడం కొద్దిలో తప్పించుకుంది.

"పరిణీత...ఇంకా...ప్చ్...పేరు జ్ఞాపకంలేదు." వాడెవడో తండ్రి పోయాక యాత్రలకని కాశీవెళ్లి అక్కడ వో అమ్మాయిని పెళ్ళి చేసుకుని వస్తాడు. తీరా ఆ అమ్మాయి కులట కూతురని తెలిశాక—"

"సరే, సరే సరయూ. మరి మీరు సాధారణంగా చదివే పుస్తకాలు ఏమిటి?"

'టట్! టట్! క్రాస్ ఎగ్జామినేషను మొదలు పెట్టింది లాయరు విశాలాక్షి లాగ' అని చాలా విసుక్కున్నాడు.

"వుడ్‌హౌస్" అని సమాధానం ఇచ్చాడు.

"హో!" అని వూరుకుంది లత.

"అగాతా క్రిస్టీ" అన్నాడతి వుత్సాహంగా.

"హూఁ!" అంది లత.

అంతవరకు తనుచదివిన పుస్తకాల్ని తలుచుకుని మురిసిపోతున్న సుందరం ఆమె 'హూ!'ను విని ఖంగారుపడి చూశాడామె వేపు. ఆమె కుడిచేయి ఆ బల్లమీదున్న సిరాబుడ్డిపై వున్నది. ఏ నిమిషాన్నయినా అది కాస్తా తన నెత్తిమీద ఘాంమంటుందేమోనని అరనిమిషం అనుమానించి కూర్చున్న కుర్చీలో కొద్దిగా తలవంచాడు ఎందుకయినా మంచిదని. అంతపని ఆమె చేయలేదు.

"మీరు శ్రీనివాసరావు నెరుగుదురా?" అని అడిగింది.

అనుకోకుండా యీ ప్రశ్న రావడంతో కుర్చీక్రింద అప్పుడే ఫిరంగేదో పేలినట్లు ఖంగారుపడి గాలిలోకి వో గెంతు వేశాడు.

"ఎరక్కపోవడమేమిటి? అతను నా ప్రాణస్నేహితుడు." కొంచెం తమాయించుకుని సమాధానం ఇచ్చాడు.

"అనుకున్నా. ఇకముందయినా అతని స్నేహం తగ్గించండి. అసహ్యమయిన అలవాట్లు అతనిదగ్గర చాలావున్నాయి." అని విసురుగా వెళ్లిపోయింది.

ఈ పద్ధతి అతని కెంతమాత్రమూ నచ్చలేదు. "మైగాడ్! కీట్సు, బైరన్, లేకపోతే ఏ కళాపూర్ణోదయమో చదవమని ఇంక వేధిస్తుందిలా వుంది!" అనిగాభరాపడిపోయాడు. అందం, ప్రేమ, లాంటి అవకతవక విషయాలమీద వ్రాస్తో, అర్ధాయుష్షులోనే 'హరీ' అన్న కీట్సు వ్రాతలు అతని కెప్పుడూ పచ్చాముదం త్రాగినట్లే వుండేవి. శ్రీనివాసరావు పినతల్లిలాంటిదే లత కూడాను. వాళ్ళకి ఎదురు చెప్పే ధైర్యం, ఇతరుల మాటలకేం గాని, తనకిమాత్రం లేదు. ఈ లతనే రెండేళ్లక్రితం శ్రీనివాసరావు మెడకి తగిలించాలని అతని పినతల్లి ప్రయత్నించింది.



ఆఖరు నిమిషంలో అదృష్టవశాత్తూ తప్పించుకుని బైటపడ్డాడు శ్రీనివాసు. శ్రీనివాసరావులాంటి తెలివయినవాళ్లే యీమె బారినుండి తప్పించుకోడానికి ప్రయత్నిస్తూవుంటే తను వోఫూల్ లాగ ఆబంధంలో చిక్కుగోడమేమిటి?

"హూఁ. ఆ శీనిగాడే సరయిన మనిషి. వాడినే అడగాలి సలహా," అని నిశ్చయించేసుకుని పట్నం ఉడాయించేశాడు, పెళ్ళికి శెలవుపెట్టి, తిరిగి వస్తానని వంకపెట్టి.

శీనిగాడే సరయినమనిషి అనుకోడంలో సుందరం పొరపాటేం చేయలేదు. ఎందుచేతనంటే లతసంగతి శ్రీనివాసుకి బాగా తెలుసు. ఎదుటివ్యక్తి ముడేసుకుని పోయేలాగ చూసే ఆమె చూపు వతను మరచిపోలేదు. "డోమినీరింగ్ డేమ్" అని ఆమెకి పేరుపెట్టాడతను. అందుకనే "లతకి వేరే సంబంధం నిశ్చయమయిందిట" అని అతని పినతల్లి శేషమ్మగారు వ్రాసేసరికతనికి బ్రహ్మానందమయిపోయింది. శ్రీలత ఇకముందు సర్క్యులేషన్‌లో వుండబోదన్న వార్తకంటె శుభవార్త అతనికింకొకటిలేదు. "ఎవడో పూర్ ఫెలో!" అనుకున్నాడు. కాని ఆపూర్ ఫెలో యే వొకనాడమాంతంగా వచ్చేసి, "త్వమేవశరణం గచ్ఛామి" అని కాళ్లమీద పడేసరికి తెల్లబోయాడు శ్రీనివాసు.

"టట్! టట్! వెంకటసూర్య శ్రీరామచంద్రబాలా త్రిపుర సుందరరావూ! ఏమిటయ్యా ప్రమాదం?" అని ప్రశ్నించాడు.

"హూఁ! మా నాన్నచాదస్తం నాకి హనుమంతుడి తోకలాంటి పేరుపెట్టడంతో ఆగలేదు. ఇప్పుడు నేనో ప్రమాదంలో ఇరుక్కున్నాను,"

"నువ్వలా ఇరుక్కోడం దెప్పుడు?"

"అది వేరు. ఇప్పుడు మీ లతని నాకు కట్టబెట్టడానికి నిశ్చయించారు." సుందరరావు తన ముక్కుమీద వొకటిచ్చుకున్నా కూడా అంత ఖంగారు పడేవాడు కాదు శ్రీనివాసు.

# ★ లతా బంధము ★

పైగా సుందరం అంత తేలికగా 'మీ లత' అనటం అతనికి నచ్చలేదు. ఆ విషయంలో గట్టిగా సుందరాన్ని మందలించే వుండేవాడు కాని ప్రస్తుతాని కంతకంటె ముఖ్యమైన విషయా లుండటం వల్ల ఆ మందలింపుని వాయిదా వేశాడు. లతకింకో సంబంధం నిశ్చయ మయిందని పినతల్లి వ్రాస్తే తాను సంతోషించాడు. కాని ఆ ఫూల్ ఫెలో తన ప్రాణస్నేహితుడు సుందరమే అని తెలియగానే అతను బాధపడకుండా వుండలేకపోయాడు. నిజంగా సుందరం వయస్సు తన వయస్సు వొకటే అయినా, అతను సుందరాన్నెప్పుడూ చంటిపిల్లవాడిని చూసినట్లు చూసేవాడు. ఇప్పుడు కొంత కోపంకూడా వచ్చింది.

“భస్ ! నువ్వు వట్టి ఫూల్ ఫెలోయి ! దీని కెలా అంగీకరించావు?”

“ఏదోలే అంతా అలా జరిగిపోయింది. విషయం తెలిసిందంటే—?”

“అన్నిటికీ అన్ని అడ్డంకులూ చెబుతున్నావు. నాకు తోచిన మంచి సలహా చెప్పనా? నిక్షేపం లా ఆ అమ్మాయిని—”

“ఏమిటీ!” ఆతులా అల్లాడిపోయాడు సుందరరావు.




## మీనత్రయము

చిత్రకారుడు: పి. నాగేశ్వరరావు—కోసూరు.

మా బాబువికదూ! నన్నిందులోనుండి బైట పడేశావంటే నేను కొత్తగా కుట్టించుకున్న సూటు కాస్తా నీకిచ్చేస్తాను. ఇంపోర్టెడ్ గేబర్డీన్, చాక్లెట్ కలర్” అని బతిమాలాడు సుందరం.

“దానికేముంది? అభిప్రాయం మార్పుకున్నట్లు మీ నాన్నకి వ్రాసేయ్”

“ప్రూఫ్! ఇలాంటి చచ్చు సలహా ఇచ్చేవాడు లేక నే, నీదగ్గరకొచ్చింది? మా నాన్న సంగతి నీకు తెలియదేమో? ఆయనకి కోపం వస్తే కొడుకూ లేడూ, ఎవడూ లేడు. అందర్నీ ఒక లాగే కడిగేస్తాడు”

“పోనీ, నీ పెళ్ళి సమయానికి వో టెలిగ్రాం పంపిస్తా నీకు తక్షణం బయలు దేరి రావలసిందని”

“అబ్బే అదీ లాభం లేదు. ఈ టెలిగ్రాం పద్ధతి స్టేల్ అయిపోయింది. పైగా మీ పిన్నికి

“అవును, ఆ అమ్మాయికి నీలాంటి మెత్తని వాడు భర్త అవుతేనే ఆ సంసారం ఏగొడవా లేకుండా వుంటుంది”

“అవునవును, 'ఎస్ డార్లింగ్, నో డార్లింగ్' అంటూ వెనకాల పనస పాడుతూ ఉండచ్చు కూడాను. తన దాకా వస్తేనే కాని ఎవడికీ తెలియదుట. నువ్వెందుకు చేసుకోలేదా అమ్మాయిని? పైగా నేనీ పరిస్థితిలో పడడానికి సగం బాధ్యత నీదే.”

“నాదా?”

“అవును ముమ్మాటికీ నీదే. రెండేండ్ల క్రితం నువ్వలా తప్పించుకుని రాకపోతే ఇప్పుడు నాకీపాట్లు వచ్చేవి కావు. రోజూ ఉదయం ఆరు గంటలకే సససానోయ్ అంటూ ఆవిడ వొకవేళ సంగీతం ప్రారంభిస్తే నేను మాత్రం భరించగలననుకున్నావా?”

ఆమాట నిజమే ననిపించింది శ్రీని

**అమృతసంజీవినీ మాత్రలు**

గర్భిణులు ప్రసవించువరకు సేవించిన సుఖప్రసవము, ఆరోగ్యసంతానము కలుగును. వేవిళ్లు, నిస్త్రాణ, పాలిపోవుట నివారించి ఉత్సాహము, నరముల పటుత్వము కలుగజేయును. నెలకు రు 3.

**ఉదరాంతకి**

చంటిబిడ్డల లివర్ స్ప్లీన్ వ్యాధులు సమస్త అవాసలు నివారించును. అజీర్ణము, కడుపుబ్బరము, ముక్కుచు విరేచనములు నివారించి, బలము, రక్తవృద్ధి కలిగించును. నెలకు రు 2.

**బాలాజీర్ణవటి**

8 సం॥లు దాటిన పిల్లలకు తరచు కలుగు అజీర్ణము, కడుపుబ్బరము, నీళ్ళ విరేచనములు తెల్లగా పాలిపోవుట, క్రమముగా కృశించుట హరించి రక్తవృద్ధి, బలము కలిగించును. నెలకు రు 1.

**శతమూలికాది లేహ్యము**

ఇది సుఖ మేహ వ్యాధులు, ఎరుపు, తెలుపుమచ్చలు, బగ్గేలుమాన్పి రక్తము వృద్ధిపరచి బలము, నరముల పటుత్వము కలిగించును. స్త్రీలఋతుబాధలు, అమిత నొప్పి నివారించి తప్పక సంతానము కలుగజేయును. లోహ్రబక సింధూరముతో తు. 40 రు 18.

**శ్రీ భుజంగరావైద్యశాల,**

**తాళ్ళరేవు, తూర్పుగోదావరి.**

వాసుకి. సుందరరావుని చూస్తే జాలి కూడా వేసిందతనికి. ఆరుగంటలకే ననవానోయ్ అని సంగీతం పాడటంలో తప్పు లేదు. ఆ వెనుకనున్న కట్టుబాట్లే భరింపరానివి. తన పినతల్లిలాగా లతకూడా కొన్ని కట్టుబాట్లకి లోనయి, జీవితం ఒకవిధమయిన క్రమశిక్షణకి అలవాటు పడాలంటుంది. వాళ్లదృష్టిలో డిటెక్టివ్ పుస్తకాలు చదివే వాడు కూడా హంతకుడితో సమానం. డిటెక్టివ్ కథలు వ్రాయడంలోగాని; చదవడంలోగాని ఆదర్శమేమీ లేదు. అందుకనే డిటెక్టివ్ కథలు తను వ్రాస్తాడని 'నీ బ్రతుక్కి ఆదర్శమంటూ ఏం లేదేమిట్రా?' అని శేషమ్మగారు తరుచు ప్రశ్నించింది. ఆదర్శాలకీ ఆచరణలకీ మధ్య అఖాతం వుందని అతనికి తెలుసు. ఆచరణకి కాని ఆదర్శాలు అడుక్కు తినడానికా అని అతని అభిప్రాయం. అతనికున్న ఆదర్శమల్లా తనవల్ల సమాజానికి కాని, ఇతర వ్యక్తులకు కాని ఎటువంటి కష్టం కలుగకుండా వుండేచాలు. అందుకనే తన ధోరణి తాను ఏదో పుస్తకాలు కాలక్షేపానికి చదువుకుంటూ కూర్చుంటాడు. అది చూసి వట్టి బద్ధకస్తుడంటుంది పిన్ని. అందుకనే అందరినుండి దూరంగా వచ్చేశాడు తాను. సుందరం కూడా తనలాంటివాడే. అతని ప్రమాదాన్ని సానుభూతితో ఆలోచించకుండా వుండలేకపోయాడు. కాని అతను దీనికి ముందు అంగీకరించేశాడు. ఆ లతచేతే 'నాకు పీడువద్దు మొర్రో' అనిపించాలి. ఆమెచేత మొర్రో అనిపించడం ఎంత ఆనందం కలిగించే విషయమయినా, అదెలా సాధ్యం?

"ప్చ్! నా బుర్రకి మించిన సమస్య నా నెత్తిన పెట్టావు," అని చివరికి విసిగాడు.

"అయితే మనస్నేహానికి తిలోదకాలు ఇచ్చుగోవలసిందే. ఆవిడ నన్ను నీతో స్నేహం చేయవద్దని శాసించింది."

"స్! నువ్వు నంబర్ వొన్ బద్దాయివి. ఆవిడతో నా సంగతి ఎందుకు చెప్పావ్?"

"ఇది బాగుంది. నేను చెప్పేదేమిటి? ఆవిడే అడిగేసింది. ఒకనాడు ఏమయిందనుకున్నావు—"

"టట్! టట్! నాకు నీకథలు వినే వోపిక లేదు."

"ఇది కథ కాదు. జరిగిన విషయం. నువ్వడిగావు కనుక చెబుతున్నాను."

"అయితే అదేదో మూడుముక్కల్లో ముచ్చటగా చెప్పు; వెనకటి కెవడో రామాయణమంతా 'కట్టె, కొట్టె, తెచ్చె' అని మూడు ముక్కల్లో చెప్పేసినట్లు."

"ఎవడో మాటలు రానివాడలా కూశాడు. నాకుమాత్రం చేతకాదు. అడ్డు చెప్పకవిను." శ్రీనివాసు అంతా విన్నాడు.

"హూఁ ఆమెకున్న రోగమే అది. మూడుముళ్ళూ ఇంకా పడకుండానే అప్పుడే హాలోమని సలహాలిచ్చెయ్యడం మొదలు పెట్టింది. 'అసహ్యమయిన అలవాట్లు అతనికి చాలా వున్నాయి'ట. అవునవును తనకి చాలా తెలుసుకదూ? "హూఁ అని చిటపటలాడిపోయాడు శ్రీనివాసు' పోపులో ఆవగింజలాగ.

"ఛస్! ఈ ఆడవాళ్లంతా ఇంతే" అని తిరిగి వోసారి విసుక్కున్నాడు. కాని ఇంతలోనే అతనికి ఛటుక్కున గుర్తొచ్చింది. తానెంత విసుక్కున్నా సుందరం సమస్య ఇంకా పరిష్కారము కాకుండానే వుందని. ఈ సమయంలో కావలసింది పోపులో ఆవగింజ కాదు.

"ఆ అమ్మాయి 'హూఁ' అని ఎప్పుడు హుంకారం చేసిందోయ్? వుడ్‌హౌస అన్నప్పుడా, అగాతాక్రిస్టీ అన్నప్పుడా?"

"అగాతాక్రిసి" అన్నాడు సుందరం.

"నీకు బాగా గుర్తుందా?"

"వో! బోల్డంత. కావాలంటే ఆవేళ సంఘటన తిరిగి మొదటినుంచి చెబుతాను."

"నో. థాంక్స్. నువ్వు కాస్త నోరుముయ్యి" అన్నాడు శ్రీనివాసు.

హఠాత్తుగా కూర్చున్న కుర్చీలోంచి ఎగిరి గంతేశాడతను. ఆకతాయి కుర్రాళ్లు కుర్చీమీద వేసిన పల్లేరుముళ్లు చూసుగోకుండా, కూర్చున్న బడిపంతులు కూడా అంతగా ఎగిరి వుండడు. అంతటితో వూరుకోక 'యురేకా' అంటూ గంతులేశాడు.

"వాట్?" అన్నాడు సుందరం.

"యురేకా! యురేకా!!" రట్టించాడు శీను.

"ఆ ప్రేమేడితాల్ని అటుంచి అసలు సంగతికి రావయ్యా నన్ను చంపక."

"అయితే విను. మెరుపులాంటి ఆలోచన వచ్చేసింది. ఆ అమ్మాయికి డిటెక్టివ్ కథలంటే మహాకోపం. దూపిన్నికి అంతేలే. నేనా కథలు వ్రాస్తానని నాబుర్రని కాస్తా కొరికి పారేసినంత పనిచేసింది. అంచేత నీవొకడిటెక్టివ్ కథ వ్రాసేయ్. దాంట్లో అరడజను హత్యలూ, ఒకడజను కిడ్నేపింగులూ, ఇంకా భూతగృహాలూ, ప్రేతస్థలాలూ, మొదలయిన వాటితో భయానకంగా వుండాలి. షిఫాను చీరలు, గులాబిచెక్కిళ్ళూ, మనోరంజితాలూ మచ్చుకయినా కనబడకూడదు. తెలిసిందా? అది చూసి 'బాబోయ్, యీహంతకుడు నాకు వద్ద'ని లత సన్నాయిమేళాల్ని వెనుకకు పంపించేసి తాను పలాయనం పటిస్తుంది. ఏమంటావ్?" సగర్వంగా అడిగాడు శ్రీనివాసు.

ఒకనిమిషం అర్థంకాక వెర్రిగాచూశాడు సుందరం. తరువాత దాని మతలబు అతని కర్థమయింది.

"శీ—శీ—శీనూ!" అతికష్టంమీద మాట్లాడగలిగాడు సుందరం.

"శీనూ! నీ మేధస్సు అమోఘం!" అన్నాడు సంతోషంగా. కాని వెంటనే సందేహం వచ్చింది. "ఇది తప్పకుండా పనిచేస్తుందంటావా?"

"అందుకు సందేహమూ?" ధైర్యం చెప్పాడు శీను.

"వెరీగుడ్. థేంక్స్ శీనూ! థేంక్స్! నువ్వన్నట్లే జరిగితే నేనీమధ్య కుట్టించుకున్న సూటు-ఇంపోర్టెడ్ గేబర్డీన్, ఛాక్లెట్ రంగు-నీకిచ్చేస్తాను" అంటూ అతిసంతోషంగా బైటికి పరిగెత్తాడు. అప్పుడేజైల్లోంచి బైటపడ్డ ఖైదీ కూడా అంత ఆనందంగా వుండడు.

"అమ్మయ్య, ఇప్పటికి దయిందీ" అని తృప్తిగా పడకకుర్చీలో కూలబడ్డాడు శ్రీనివాసులు. కాని ఇంతలోనే దూసుకుంటూ లోపలికి వచ్చేశాడు సుందరం.

"శీనూ! నువ్వు చెప్పిందంతా బాగుంది కాని నాకు వ్రాయడం చేతకాదే? వూఫ్! భయానకమయిన పెద్ద డిటెక్టివ్ కథ అటుంచి వర్రీ...అనగా అనగా రాజు కథకూడా వ్రాయలేను. వీళ్ళు తిస్సారవ్వలా బొడ్డూ! ఈ కథకులు గాళ్ళంతా ఎలా వ్రాయగల్రో! అందుకనే ఆజాతిలో నాకు తెలిసినవాళ్లందరికీ బటతలే."

అప్పుడప్పుడే అక్కడక్కడ నున్నబడుతూన్న తన తలని తడుముకున్నాడు శ్రీనివాసరావు.

ఛప్! నువ్వొక పెద్ద—ఊఁ సరేలే. ఆ వ్రాసేదేదో నేనే వ్రాసేసి నీ పేర పంపించేస్తా పత్రికకి. వైవాహికములందు అబద్ధపుపనులు చేయవచ్చు."

"ఓ! థేంక్స్! నిజంగా, నేను కొత్తగా కుట్టించుకున్న సూటు—"


కలవరపడు స్త్రీలకు



"కుమారి" మాత్రలు మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతఅనవసరం
వెల (సాదా) రు. 3/-
(స్పెషల్) రు. 5/-
(ఎక్‌స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజిప్యాకింగు ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.

Stockists :—(1) Indo Medical Supplies, 3. Pauliappan St., G. T. Madras;
(2) L. M. Mukerji & Sons Ltd., 167, Dharamtola St., Cal—13.

# ★ లతాబంధము ★

"—ఇంపోర్టెడ్ గేబర్డీన్, ఛాకొలెట్ రంగు. తీసిగట్టి సముద్రంలో పారేయ్. నాకు మాత్రం వద్దు."

*     *     *

రెండురోజుల తరువాత గొప్ప డిటెక్టివ్ కథ నొకదాన్ని వ్రాసేశాడు శ్రీనివాసరావు. అందులో ఏ పేజిలోనయినాసరే అర్ధరాత్రి వొంటరిగా బైటకి వెడితే బుర్ర ఢామ్మనాల్సిందే. అంతమంచికథ తన పేరులో కాకుండా ఆ సుందరం పేరులో ప్రచురించబడుతుందే అని బాధపడ్డాడతను. అది తనపేరిట పంపుకుంటే, ఆర్థర్ కొనన్ డాయిల్, షెర్లాక్ హోమ్సులలాగ, తన పేరు, తన సతీషచంద్రుని పేరూ ఆ చంద్రార్కం భూమిమీద నిలిచిపోవూ? అయినా స్నేహితునికోసం తానీ త్యాగం చేయవలసిందే. తన మిత్రుడు దీనిని తన ముషినూటుతో—ఎంత ఇంపోర్టెడ్ గేబర్డీనయితే నేం—పోల్చి వేయడం నచ్చలేదతనికి. బరువైన హృదయంతో కథని పంపించేశాడు. కొద్ది రోజులలో నే అది ప్రచురించబడింది. అది చదివిన తరువాత కొంతమంది సుందరంతో స్నేహం మానేశారు. ఆడవాళ్లు ఆమడదూరం పారిపోయేవారు. ఆ కథ యొక్క ప్రభావం అంత ఘోరంగావుంది. ఇదంతా చూసి సంతృప్తి చెందాడు శ్రీనివాసరావు. ఉండవలసిన విధంగా అట్మాస్ఫియర్ వుందని సంతోషించాడు. ఇక ఏ నిమిషానికయినా సుందరం తన సూటు పట్టుగుని తయారవుతాడని వూహించుకున్నాడు. అతని వూహకూడా అంత అబద్ధం కాలేదు. సుందరం వచ్చాడు. కాని సూటుమాత్రం తీసుగుని కాదు.

"శ్రీనివాసరావూ! నీ వ్యూహాన్నంతటినీ తునాతునకలు చేసేసిందా లత. అది అలాటప్పయ్య లత కాదోయ్. మహా గట్టి లత. నా పికకి వురపడిందా లత," అని వలవల వాపోయాడు.


ఆ దగ్గును అణచండి-ఆ గొంతుపుండుకు ఉపశమనం కలిగించి మాన్పండి-రొమ్ము, శ్వాసకోశ బాధలను వెంటనే తొలగించండి




పెప్స్ సేవించండి.

PEPS

జగద్విఖ్యాతి గాంచిన

గొంతు, రొమ్ము టేబ్లెట్లు.

మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.



పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన, నివారక సారములు కలవి. మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరిఅయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి పరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంత శక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గులను అణచివేస్తాయి. గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి, కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్‌ఫ్లుయేంజా, బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.

సోల్ ఏజెంట్లు : దాదా & కో, 86, సైనప్పనాయక్ వీధి, మద్రాసు-8.


"టట్! టట్! నాన్సెన్సు. నీలాంటి హంతకుడిని—"

"ఇదిగో యీ వుత్తరం చదువుకో ఆమె వ్రాసింది-" అంటూ వో వుత్తరాన్ని శ్రీనివాసుమీద పడేశాడు.

ఉభయ కుశలోపరులూ, ఉపోద్ఘాతాలూ అయాక ఆ వుత్తరంలో:

"మీరు వ్రాసిన కథ చదివాను. అది మీరు వ్రాసిందే అయితే చాలా విచారించాల్సిందే. అయినా, ఆ వ్రాత, అది చూస్తే శ్రీనివాసరావు వ్రాసి, శేషమ్మగారికి భయపడి మీపేర పెట్టినట్లు కనబడుతోంది. అతని మోరల్సు అంతవరకే. పైగా సతీష చంద్రుడు అతని డిటెక్టివ్ అని విన్నాను. అలాకాక అది మీరే వ్రాసినా అంత ఫరవాలేదు. వ్రాయడం చేత నవడం ప్రధానం. కథావస్తువు తరువాత చూసుగోవచ్చు..."

"భేష్! సైతాను నయినా సరే, పొగడవలసిన చోట పొగిడి తీరాల్సిందే. సతీషచంద్రుని పేరునిబట్టి అదినే వ్రాశానని పసిగట్టేసింది. గొప్ప పరిశోధన." మెచ్చుగున్నాడు శ్రీనివాసు, తన మోరల్సుగురించి ప్రస్తావించిన విషయం విస్మరించి.

"అందులో పొగడవలసినదేమీ నాకు కనబడటంలేదు. ఏం వ్రాసిందో చూశావుగా? తాను వచ్చాక నా పిలక పుచ్చుగుని, అమ్మాయి, అబ్బాయి కథలు వ్రాయిస్తుందిట.

"దాంట్లో భయపడవలసిందేమీ లేదే! నీకు కథలు వ్రాయడం రాదుగా? ఇంక నీ పిలక పట్టుగుని ఏం చేస్తుం'దావిడ?"

"అబ్బబ్బ! పిలక నేది పట్టుగున్నాక, ఒక్క కథలు వ్రాయడమేనా, వుంటా? మన కిష్టంలేనివి వందపనులు చేయమనవచ్చు. దెబ్బలాట నేనూ ఆడగల్ను. కావాలంటే ఆవిడ పిలక నేనూపట్టుగోగల్ను. కాని ఇంట్లో రోజూ యీ ప్రహసనాలు ఆడి ఇరుగుపొరుగు వాళ్ళకి టికట్టు లేకుండా వినోదం కలిగించడం నాకిష్టంలేదు. అందుచేత నే మన పిలకపట్టుగోడానికి ఆమె కన్ని కారణాలున్నప్పుడు ఆ పిలకని ఆమె కెందుకంది వ్వాలీ అంట?" కుతకుత వుడికి పోయాడు సుందరం.

"అయినా పెళ్ళి కాకుండానే ఇంత బరితెగించి నీకు వుత్తరాలు వ్రాస్తోందని మీ నాన్నకి తెలియజెయ్యి."

"ఈ సంగతాయనకి తెలుసు. కోపగించి జంధ్యం తెంపుగోడానికి మారుగా ఆయన ఘొల్లున నవ్వారు. ఆడపిల్ల అంటే అలా వుండాలిట! మైఫుట్!"

"మా పిన్ని అచ్చంగా అలానే అంటుంది. మత సంప్రదాయాలు కాపాడ

(30-వ పేజీ చూడండి)

# లతాబంధము

(24-వ పేజీ తరువాయి)

కలసిన యీ ముసలాళ్లే ఇలా తయారవుతే ఇంక చేసేదేమిటి? పైగా ఇందులో వెనుక నీవేదో వుత్తరం వ్రాసినట్లు వ్రాయబడిందేం? నాకు చెప్పలేదే?"

"ఏం చెప్పను? అదంతా పెద్దగాథ"

"అయితే ఇప్పుడు చెప్పకు. వినే వోపిక నాకులేదు"

"అంతా పూర్తిగా వింటేకాని సీనేరియో అర్థంకాదు. నే నీవూరు వచ్చేముందు వాళ్ళ నాన్న, అంటే లతనాన్న, "నాయనా, వుత్తరాలూ అవి వ్రాస్తూవుండు" అన్నాడు. బాగుండదని రాగానే వొకటి వ్రాశాను. చాలా చిన్న వుత్తరం. వెంటనే దాని కామె సమాధానం వ్రాసింది, చివర నాలుగు ప్రశ్నలిరికించి. ఏం చేయను? తిరిగి వ్రాయవలిసి వచ్చింది. దాని కావిడ సమాధానం వ్రాసింది. మళ్ళా నేను-"

"వ్రాశావు. చివరికి ఆవిడతో తల లోతు కరెస్పాండెన్సులో మునిగిపోయావు. మీ నాన్న ఛాదస్తం నీకూ పట్టుకుంది. ఆమాట చెప్పడానికి నా ప్రాణం తీశావు."

"అంతా వివరంగా చెబితే నీకేమైనా వుపాయం తగలవచ్చని"

"ఇంతవరకూ వచ్చాక ఇంక దీనిని తప్పించడం మంచిదికాదు. మాపిన్నికి తెలిసిందంటే నేనుకూడా ప్రమాదంలో ఇరుక్కుంటా. దీనికంతా గ్రంథకర్తని నేనని తెలిసిందంటే ఆవిడ ఆలోచనలు రకరకాలుగాపోయి, నే నేదో స్వార్థానికిలా చేశాననుకుని నా మెడకి వురివేస్తుంది."

"అయితే నేం? నీవు చాలా తెలివయినవాడివి. లతని భరించగలవు. శివుడు గంగని భరించినట్లు."

"ఆ-శివుడిదంతా ఛాదస్తం లెద్దూ? ఆ గంగని కాస్త కొండ మించి భడల్న క్రిందికి కోసేయక నెత్తిన పెట్టుకున్నాడు. అయినా నాకంత అవసరం రాలేదుగా?"

"అయితే మన స్నేహం ఇంతే నన్నమాట?

"అవును."

"నువ్వో సిడ్నీ కార్టన్ వనుకున్నాను." వాడెవడు?"

"డికెన్సు కేరక్టరులే. చాలా త్యాగం చేశాడు."

"ఓహో! బహుశా తెలుగులో అలాంటి వాళ్ళు లేరనుకుంటా."

"లేకేం? వుంటే వుంటారు బోల్డుమంది. మన నాగయ్య 'త్యాగమయమీ జీవనమూ' అంటూ పాడేరు కూడాను."

"నే విన్లేదు."

సంభాషణ తప్పుదుదారి త్రొక్కిందని గ్రహించాడు సుందరం. అతనికి శ్రీనివాసరావుని ఎలా మెత్తబరచాలో తెలుసు!

"శ్రీనివాసూ!" బ్రతిమాలాడు.

"ఉహూఁ!"

"శీనూ!"

"అబ్బ!—సరెలే." లొంగిపోయాడు. అలాకాక ఇంకోలాగ చేయలేడతను.

"అయితే నేనిప్పుడో వుత్తరం చెబుతా వ్రాయి."

తన చెవులని తానే నమ్మలేక పోయాడు సుందరం. శ్రీనివాసు తనని వేళాకోళం చేసున్నాడనుకున్నాడు.

"లతకే? ఛస్! ఇంక నేనామెకి ఒక్క వుత్తరం కూడా వ్రాయను."

"ఛప్! ఇప్పుడు వ్రాస్తావు. అది కూడా నేను చెప్పినట్లు వ్రాస్తావు. ఇదిగో కాగితం, ఇదిగో కలం. రెడీ?" అన్నాడతిసీరియస్‌గా. అతనిలో ఏదో ఇన్స్పిరేషన్ హఠాత్తుగా కలిగింది.

"'మీరు వ్రాసినట్లు ఆకథ వ్రాసింది శ్రీనివాసరావే. అది మీరిట్టే గ్రహించినందుకు మీ మేధస్సునతెంతయినా మెచ్చుకున్నాడు. సతీష చంద్రుని బుర్రని మించిన బుర్రమీదని—"

"మధ్యలో నీ ప్రసక్తిదేనికి?" అడ్డు చెప్పాడు సుందరం.

"వ్రాయవోయ్ అడ్డుప్రశ్నలు వేయక. దానివల్ల నీవు ఇంకా నాతో స్నేహంగా వున్నావనీ, తన వుత్తరాల్ని ఫూల్‌లాగ నాకు చూపిస్తున్నావనీ ఆవిడకి తెలియాలి. ఊఁ వ్రాయి...

'కాని అతను నాకోరిక మీద నే అలా పంపించాడు. మీరు సినిమాలని చాలా పొగుడుతారని, ఈమధ్య నేనో సినిమా చూశాను.—"

"నేను సినిమా చూసి రెండేళ్లయింది. ఈమధ్య చూడందే?" మళ్లా అడ్డొచ్చాడు సుందరం.

"చూడకపోవడ మేమిటి? చూశావు. వెర్రివేషాలు వేయక వ్రాయి..."

'ఆ సినిమా చాలా బాగుంది. అందులో కథానాయకురాల్ని చూస్తే అచ్చంగా మీరు గుర్తుకొచ్చారు. ఆమె చీపురుకట్ట చేతిలో లేనిదే భర్తతో మాట్లాడలేదు.'

"ప...వ్...వ్...వ్!" అతి ఖంగారుగా నోరు చప్పరించేశాడు సుందరం.

"ష్! ఇది నీకోసమా? నాకోసమా?...

'భర్తని అస్తమానూ ఇలా చెయ్యండి, అలా చెయ్యండి అని ఎంతో ముచ్చటగా మాట్లాడేది, మీలాగే. ఆభర్త నాలాగ మెత్తనివాడు కాకుండా మానాన్నగారిలాగ అగ్గిపెట్టి అయివుంటే వారి సంసారంలోని కీచులాటలు చూడటానికి ఎంతయినా ఇచ్చివుండేవాడిని.'—

తీసుకుని వెంటనే పోస్టులో వేసెయ్."

సుందరానికి పూర్తిగా బుర్ర పోయింది. అతని వళ్ళంతా చెమటపట్టి తడిసిపోయింది. అతని కీవుత్తరం తలాతోకా అర్థంకాలేదు.

"దీనిభావ మేమిటయ్యా తిరు—" సందేహం వెలిబుచ్చాడు.

"లతని వదుల్చుకోవాలంటే డైరెక్టు ఏక్షన్ తప్ప ఇంకోటి పని చేయదు. తనని గురించి నీవిటువంటి అభిప్రాయంలో వున్నావని తెలిశాక పెళ్ళిపీటలమీద నుండి నిన్ను మెడకాస్తా పట్టుకుని బైటకి విసిరేయకపోతే జుట్టుతీయించుకుని ముక్కు మూసుకుని ముక్తేశ్వర్‌లో సన్యసిస్తా," అని ప్రతిజ్ఞ చేశాడు శ్రీనివాసు.

"ముక్తేశ్వర్‌లో నే సన్యసించడ మేం?"

"ప్రాసకోస మేడ్చానయ్యా. నన్ను వూరికే విసిగించకు."

"ఇదికాస్తా ఆమె మానాన్నకి చూపిస్తే?"

"తనగురించి అంత ముచ్చటయిన వర్ణనలున్న వుత్తరాన్ని లతలాంటి పిల్ల ఇంకొకరికి చూపెడుతుందా? అసలు అది చదివీ చదవడంతోటే చింపిపారేయకపోతే ముక్తేశ్వర్ — ఏం లేదులే. వెంటనే పోస్టుచేసేయ్."

అంతకంటే వేరే హామీ సుందరానికి అక్కరేదు. ఎక్స్‌ప్రెస్ పోస్టులో ఆ వుత్తరాన్ని పంపించేశాడు.

* * *

ఇది జరిగిన నాలుగవ రోజున శ్రీనివాసరావు వుదయం ఎనిమిది గంటలకి అలారం పెట్టుకుని లేచి, బదకంగా వొళ్ళువిరుచుకుని 'కాఫీ'. అనుకునే సమయంలో సుందరం హడావిడిగా దూసుకొచ్చి అమాంతంగా అతన్ని కౌగలించుకుని,

"శీనూ! నీ మేధస్సుకి పరిమితిలేదు. హెర్క్యూల్ పైరోట్, షెర్లాక్ హోమ్సు, ఆమాటకొస్తే జీవ్సు వీళ్ళందరి బుర్రలోని గుంజూ తీసుకుని దాన్ని పదిపెట్ల గుణించి ఆ మొత్తాన్ని నీ బుర్రలో ఇరికించాడు దేవుడు. ఇదిగో యీ వుత్తరం చదువుకో" అని చిన్న కాగితాన్నొకదాన్ని అతనిమీద పడేశాడు.

అది సుందరం తండ్రి వ్రాసింది. ఆయన ఎంతటి ఛాందసుడయినా చెప్పవలసింది ఖచ్చితంగా మూడు ముక్కల్లో చెప్పివేయగలిగినందుకు సీను ఎంతయినా సంతోషించాడు. అందులో:

"దౌర్భాగ్యుడా! ఇప్పట్లో నీవు శెలవు పెట్టి రానక్కరలేదు" అని వుంది. ★

[శ్రీనివాసరావు, లతనుండి తప్పించుకున్న వయినం 18-7-55 ఆంధ్ర వార పత్రికలో "దత్తుడు"అన్న పేరిట ప్రచురింపబడింది] ★